విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 02, మే 2023

ఘనంగా శ్రమజీవుల పండుగ

విశాలాంధ్ర-గుంతకల్లు : శ్రామికుల పండుగ అయిన ప్రపంచ కార్మిక దినోత్సవ (మే డే) వేడుకలను గుంతకల్లులో ఘనంగ జరుపుకున్నారు.సోమవారం 138వ మేడే వేడుకలకు కార్మిక సంఘాల నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మిల్లు హమాలి కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదగా ఎన్టీఆర్ కూడలి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో చెక్కభజనలు తో పండుగ వాతావరణం లో వేడుకలను జరుపుకున్నారు... ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజవర్గం సహాయ కార్యదర్శి బి.మహేష్ ,సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, ఏఐటీయుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య పాల్గొన్నారు. అనంతరం మిల్లు హమాలి కాలనీ సంఘం నాయకులు డి. జగదీష్ కి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ మాట్లాడుతూ...కార్మిక దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక, కర్షక, సంఘటిత, అసంఘటిత రంగాల్లో ఉన్న కార్మికులు మేడేను ఘనంగా జరుకుంటున్నారని అన్నారు. ఈ మే డే ర్యాలీలో ఏఐటీయుసి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ పట్టణ మండల సహాయ కార్యదర్శులు ఎస్ఎండి గౌస్, రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర ,ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప,హమాలీలు చెరువు నాగన్న, రామాంజనేయులు, బండయ్య, లింగమయ్య, ఈరన్న ,బాబా ఫక్రుద్దీన్ ,చిదాంబరం,లింగ, సిపిఐ నాయకులు మల్లయ్య ,పుల్లయ్య, ఉమ్మర్ బాషా,దౌలా,షబ్బీర్,వంశీకృష్ణ, నందు,వెంకట్ నాయక్ ,ఎన్ కొట్టాల బాషా,మున్సిపాల్ నరస య్య,దాస్ ,కొండయ్య,హమాలీలు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు 20 గొర్రెలు మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: పిడుగు పాటుకు గురై 151 మేకలు, గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటన మండలంలోని వద్దే కొత్తూరు గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు, బాధితులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన లింగప్పనే రైతుకు చెందిన లింగప్ప అనే రైతుకు సంబందించిన 20గొర్రెలు, పొట్టేళ్ళు ముత్తువాత పద్దాయి. దీంతో రూ.3లక్షలు మేర నష్టం జరిగినట్లు తెలిపారు. ఆదివారం రాత్రి భారీగా ఉరుములు మెరుపులు రావడంతో పిడుగుపాటు శబ్దానికి మృతి చెందినట్లు గుర్తించారు. దీంతో సోమవారం ఉదయం బొమ్మనహాల పశువైద్యాధికారి వెంకటరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృత్యువాత చెందిన గొర్రెలకు పోస్టుమార్టం చేసి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, గొర్రెల పెంపకం తోని జీవనం సాగిస్తున్న ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

మే డే స్ఫూర్తితో బీజేపీని గద్దె దింపుదాం

విశాలాంధ్ర-గుంతకల్లు: దేశంలో బిజెపి పాలనలో బ్రిటిష్ కాలం నాటి చట్టాలతో నల్ల చట్టాలు తీసుకొచ్చి కార్మికులను బానిసత్వ సంకెళ్లు వేసేందుకు ప్రయత్నిస్తున్నారని దేశవ్యాప్తంగా కార్మికులందరూ ఏకమై బీజేపీని గద్దె దింపేందుకు కలిసికట్టుగా రావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పిలుపునిచ్చారు.సోమవారం 138వ మే డే కార్మిక రోజుని సిపిఐ ఆధ్వర్యంలో ముఖ్య అతిధులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజవర్గం సహాయ కార్యదర్శి బి.మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ ,26 వ వార్డు సీపీఐ కౌన్సిలర్ బోయ లక్ష్మి ,2 వ వార్డు సీపీఐ మాజి కౌన్సిలర్ రమాదేవి పాల్గొన్నారు. ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా పాత గుంతకల్లు హమాలి కార్యాలయం ఆధ్వర్యంలో ఏఐటియుసి పథకాన్ని ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో, మిల్లు హమాలి కార్యలయం ,పాత గుంతకల్లు హమాలి కార్యాలయం, హమాలి కాలనీ లో ,మున్సిపల్ కార్యాలయం ,బీటి పక్కిరప్ప కాలనీ, ఏఐటియుసి కాలనీ ,జిన్నింగ్ హమాలి, ఎస్టేట్ కార్మికుల ఆధ్వర్యంలో ఏ ఐ టి యు సి పథకాన్ని నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి. జగదీష్ మాట్లాడుతూ...మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాక కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. పోరాడి సాధించుకున్న 44 చట్టాలను కేంద్రం రద్దు చేసిందన్నారు.రాష్ట్రంలో హక్కుల కోసం ఉద్యమిస్తే, పోరాడితే, ప్రశ్నిస్తే, అక్రమంగా కేసులు పెడుతున్నారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నిబంధనలన్నీ వారి గుప్పెట్లో పెట్టారని మండిపడ్డారు. ప్రభుత్వ సంపదలను అంబానీ, అదానీలకు దోచి పెడుతున్నారని తెలిపారు. మోడీ చెప్పినట్లుగా జగన్ పాలన సాగిస్తూ.. కార్పోరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టు బెడుతున్నారని అన్నారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను నరేంద్ర మోడీ తీసుకువస్తున్నాడని నల్ల చట్టాలను కట్టడి చేసేందుకు కార్మికుల హక్కులను సాధించుకునేందుకు మరోసారి కార్మికులంతా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ పట్టణ మండల సహాయ కార్యదర్శులు ఎస్ఎండి గౌస్, రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర ,ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప ,హమాలీలు బండయ్య, లింగమయ్య, ఈరన్న ,బాబా ఫక్రుద్దీన్ ,చెరువు నాగన్న, రామాంజనేయులు, చిదాంబరం,లింగ, సిపిఐ నాయకులు మల్లయ్య ,పుల్లయ్య,దౌలా, షబ్బీర్,వంశీకృష్ణ,నందు,మున్సిపాల్ నరసయ్య,దాస్ ,కొండయ్య పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల కబంధహస్తాల్లో కార్మిక చట్టాలు నలిగిపోతున్నాయని, వాటిని పరీక్షించుకోవడమే ధ్యేయంగా కార్మిక, కర్షక సంఘాలు పోరాటం చేయాల్సి ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా కళ్యాణదుర్గంలో ఆర్టీసీ డిపో ఎదుట అరుణ పతాకాన్ని ఎగురవేసిన ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ అధ్యక్షతన జరిగిన మే డే సంబరాలకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు ఆర్టీసీ టెన్త్ క్లాస్ యూనియన్ జిల్లా నాయకులు ఖాన్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ 137 ఏళ్లుగా కార్మికులు సాధించుకున్న చట్టాల పరిరక్షణతో ముందుకు సాగుతున్నారని 44 చట్టాలను కాపాడుకుంటూ, ఎనిమిది గంట ల పని విధానాన్ని అమలుపరచుకున్నారన్నారు . కర్షకులకు మూడు నల్ల చట్టాలను తెచ్చి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో ఎన్ని అన్నదాతలను ఇబ్బందుల్లోకి పట్టిందని మండిపడ్డారు. అయితే ఏడాది పాటు రైతులు సమిష్టిగా పోరాటాలు చేసి చట్టాలను రద్దు చేయించిన ఘనత సాధించుకున్నారన్నారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటి తెచ్చి రైతు హక్కులను హరిస్తుందన్నారు . అన్ని రకాల ధరలు పెంచి నిత్యావసర వస్తువులు పేద ప్రజలకు అల్లంత దూరంలో చేసిందన్నారు. ముఖ్య మంత్రి జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ వేల కోట్ల మద్యం ఆదాయాన్ని సమకూర్చుకున్నాడని, అని గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో నరేంద్ర మోడీ, జగన్మోహన్ రెడ్డి లకు అధికారం నుండి గద్దె దింపడానికి కార్మిక కర్షక శక్తులను ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు మేడే ఉత్సవాల్లో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ నుంచి ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి మసీద్ సర్కిల్లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు మే డే పాటలతో అలరించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప , కేశవరెడ్డి ,గోపాల్, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర నాయక్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఖాన్, సీపీఐ నియోజకవర్గ నాయకులు ఆంజనేయులు, ఓంకార్, నరసింహులు, రఘువీరా, తిలక్ పాల్గొన్నారు.

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: అనంతపురం నగరంలోని బళ్లారి బైపాస్ రోడ్ లో కొత్తూరు లారీ డ్రైవర్స్ , క్లీనర్స్ ఆధ్వర్యంలో మే డే కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి డ్రైవర్స్ , క్లీనర్స్ యూనియన్ అధ్యక్షుడు వెంకటేశ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా గా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ లారీ డ్రైవర్స్ క్లీనర్స్ అందరికి 137వ మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.పని గంటల కోసం అమెరికా దేశంలో చికాగో నగరంలో 20సంవత్సరాల పాటు సుదీర్ఘంగా పోరాటాల నిర్వహించి, కొన్ని వేల మంది బలిదానాలతో సాధించిన 8గంటల పని విధానం రావడం కార్మికుల ఘనత అన్నారు. దాని స్ఫూర్తితో ప్రపంచంలోని వివిధ కార్మిక లోకం పోరాటాలు నిర్వహించి నేడు ప్రపంచంలోని అన్ని దేశాలలో 8 గంటల పని విధానం ప్రభుత్వ,ప్రైవెట్ సంస్థలలో అమలు జరుగుతుండటం వారి త్యాగ ఫలితం.భారత దేశంలో 70 సంవత్సరాల కాలంలో చాలా ప్రభుత్వలు చాలా మంది ప్రధానులు అనేక పరిశ్రమలు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేస్తే నేడు కేంద్రంలో అధికారంలోకి ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్న బారి ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని అదాని కి అంబానికి అప్పచోప్త ప్రైవేటీకరణ చేస్తున్నారు. అదే విదంగా75 సంవత్సరాల కాలంలో సుదీర్ఘ పోరటలతో 44 కార్మిక చట్టాలను సాదించుకోవడం జరిగింది. నేడు మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాల తూట్లు పొడుస్తూ 4కార్మిక కోడ్లు గా మార్చి కార్మిక హక్కులను కలరాస్తుంది..అధికారంలో రాక ముందు మోడీ సంవత్సరం కి 2కోట్ల ఉద్యోగుల ఇస్తాం అన్న మోడీ, రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానాని హామీలు గాలికి వదిలేసి నిరుద్యోగులను మోసం చేస్తున్నారు..మరో వైపు రైతులను వ్యవసాయ రంగన్నీ అభివృద్ధి చేస్తాను అన్ని వాగ్దానం గాలికి వదిలేశారు..ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల గద్దె దింపి వరుకు పోరాటం ఆగదు అని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి కృష్ణుడు యూనియన్ వర్కింగ్ అధ్యక్షుడు మురళి,దాము, రఘునాథ్ రెడ్డి నాగరాజు ఖాజావలి గోవిందు మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: రాయదుర్గం పట్టణంలో ఆర్టీసీడిపో నందు సోమవారం మేడే సందర్భంగా కార్మికదినోత్సవంను సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ నాయకులు ఎం నాగార్జున ఆర్టీసీ కార్మిక సంఘం అధ్యక్షుడు రామలింగప్ప, శ్రీరాములు, మురళి,జగదీష్ ,ఎస్ ఎన్ నాయక్,కెటి.రెడ్డి ,ఎస్ఎం .స్వామి, సిపిఐ నాయకులు తిప్పేస్వామి ,నరసింహులు, గంగాధర, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు మల్లికార్జున ,అరవింద, మహేష్ , కుమార్ ,అనిల్ కుత్రేస్, ఆయేషా ,పార్వతి ,సుజాత పాల్గొన్నారు.

కూడేరు: మండల కేంద్రంలోని కూడేరులో సోమవారము సిపిఐ. రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో. మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ సర్కిల్ నందు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి గోపాల్, ఏఐటీయూసీ నాయకులు గోవిందు, సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మలు జండా ఆవిష్కరణ చేశారు. రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెరుగు సంగప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రమణ, సిపిఐ మండల నాయకులు వెంకటేష్, ప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు సంగమేష్, మోహన్, రాజు పాల్గొన్నారు.

యాడికి: పెద్దవడుగూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులతో కలసి 137 వ మే డే వేడుకలను ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియ ర్ నాయకులు నారాయణ చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. సిపిఐ సీనియర్ నాయకులు గౌడ్, మల్లికార్జున నాగేంద్ర, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి, క్రిష్టిపాడు, శాఖ కార్యదర్శి అల్లా బ కాష్, సిపిఐ నాయకులు శేషు, గోపాల్, రామాంజ నేయులు, సుధాకర్ రెడ్డి, మల్లికార్జున, రామాంజనేయులు పాల్గొన్నారు.

రాప్తాడు: 137వ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర అధ్యక్షతన మండల కేంద్రంలో జెండా ఎగురవేశారు. చిరుతల మల్లికార్జున మండల సహాయ కార్యదర్శి ఎం. చలపతి రామనేపల్లి శాఖ కార్యదర్శి పెద్దిరాజు, ఎస్ భాషా చౌడప్ప, పెదయ్య, శ్రీనివాసులు, శ్రీరా ములు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మేడే సందర్భంగా విడపనకల్లు మండల కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయం దగ్గర జెండా ఎగరవేశారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చెన్న రాయుడు ఆటో కార్మిక నాయకులు నాగరాజు వెంకటేష్ హమాలీ యూనియన్ నాయకులు ఎం రామాంజనేయులు రాజశేఖర్ వీరాంజనేయ తిప్పన ఓబులేసు పెద్దన్న సురేష్ పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రంలోని వెం గమ్మ నాయుడు కాలనీలో సిపిఐ నాయకులు కార్యకర్తలు సోమవారం 137వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు . రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు సిపిఐ సీనియర్ నాయకులు ఓబిరెడ్డి, గరిడీ శివన్న, జూటూరు బ్రదర్స్ బషీర్, మహమ్మద్ రఫీ, అబ్దుల్ రజాక్ వద్దే రాముడు బందారు రాఘవ, బాలన్న, హరిదాసు, రవితేజ పాల్గొన్నారు

అనంతపురం అర్బన్: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సోమవారం అనంతలో వాడవాడలా కార్మిక జెండా రెపరెపలాడింది. ఈ నేపద్యంలో అనంత రూరల్ పరిధిలోని అక్కంపల్లి పంచాయితీ సదాశివన్ కాలనీలో రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామక్రిష్ణ కార్మిక పతాకాన్ని ఎగురవేశారు.ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కేంద్ర ప్రభుత్వం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడిచి కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తోందని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రమేష్, నరేష్,ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.నగరంలోని ఫెర్రర్ కాలనిలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు ఆశాఖ మాజీ కార్యదర్శి మురళీ కృష్ణ కార్మిక జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో పెద్దన్న, నరసింహా మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఎఐటియుసి అనుబంధం హమాలీ యూనియన్ కార్యాలయం వద్ద కార్మిక దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శ్రామిక జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హమాలీలు పాల్గొన్నారు.నగర పరిధిలోని ఆజాద్ నగర్ లో ఏర్పాటు చేసిన కార్మిక దినోత్సవ వేడుకలకు సీపీఐ జిల్లా సమితి సభ్యుడు జంగటి శెట్టి రామాంజినేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా కార్మిక జెండాను ఎగురవేశారు.8 గంటల పనిదినం కోసం చికాగో నగరంలో జరిగిన కార్మిక ఉద్యమాన్ని గుర్తు చేసుకున్నారు. కార్మిక హక్కులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామాంజినేయులు పిలుపు నిచ్చారు. సీపీఐ అనుబంధం చేతి వృత్తి దారుల సమాఖ్య ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ కాలనీలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి.వృత్తి దారుల సమాఖ్య అధ్యక్షుడు హరికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అద్యక్షుడు లింగమయ్య, గొర్రెలు మేకల పెంపక.దార్ల సంఘం రాష్ట్ర కన్వీనర్ పోతలయ్య ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.కార్మిక జెండాను ఎగురవేసి శుభాకాంక్షలను తెలుపుకున్నారు. నాయకులు వెంకట్, ప్రసాద్, లలిత పాల్గొన్నారు.నారయణ పురం గ్రామ పంచాయితీ పరిధిలోని నవయుగ కాలనీలో ప్రపంచ కార్మిక దినత్సవం అట్టహాసంగా నిర్వచించారు. ఎఐ వైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ హాజరై ఎర్ర జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ శాఖా కార్యదర్శి రాజు,నాయకులు మోహన్, శ్రీకాంత్, లిఖిల్ తదితరులు పాల్గొన్నారు.కామ్రేడ్ పార్వతమ్మ కాలనిలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సీపీఐ శాఖా కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర కార్యవర్గ సభ్యుడు సుందర్ రాజు ఎర్ర జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర విశ్రాంత మేనేజర్ వీరన్న, ఆజాద్ నగర్ సీపీఐ కార్యదర్శి ఈశ్వరయ్య, సహాయ కార్యదర్శులు పాండురంగ, షబ్బీర్, శివశంకర్, మహిళా సమాఖ్య శివమ్మ స్థానిక ప్రజలు పాల్గొన్నారు. 2 వ. డివిజన్ పరిధిలోని కల్పనా జోషీ కాలనీలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్ స్వామి, సీపీఐ జిల్లా సమితి సభ్యురాలు జయలక్ష్మి, శాఖా కార్యదర్శి ప్రసాద్ గౌడ్ కార్మిక జెండాను ఎగురవేశారు. రమణ, జయమ్మ, రేష్మ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి: పట్టణంలోని రంగప్ప కాలనీలో సోమవారము కార్మికుల దినోత్సవం సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి రంగయ్య ఆధ్వర్యంలో ఎర్ర జెండా ఎగరవేసి ఘనంగా కార్మికుల దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఎంతోమంది కార్మికులు ప్రాణాలు త్యాగాలు చేసిన రోజు కావడం ప్రతి సంవత్సరం మే 1వ తేదీన ప్రతి కార్మికుడు ఒక వేడుకలా జరుపుకుంటున్నారు. సిపిఐ టౌన్ కార్యదర్శి చిరంజీవి, సిపిఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య పాల్గొన్నారు.

శింగనమల: ప్రపంచకార్మికులరా ఏకంకండి అనే నినాదముతోఊరువాడ 137వమేడే వేడుకలు సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చెన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో తరిమెల, నిదనవాడ, శింగనమలలో జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. సీపీఐ మ ండలసహాయకార్యదర్శులు, మధుయాదవ్,ఓ బులపతి, చేనేతవ ండ లకార్యదరి ్శనేసేమ ధు,వెం కటరెడ్డి, నారప్ప, తరి మెల సర్పంచ్ ఓబిలేసు, గోవర్ధనరెడ్డి ,బాలిరెడ్డి, చెన్నారెడ్డి, లక్ష్మిరంగయ్య, స్వరనాగప్ప, నారాయణస్వామి,నాగరాజు,మునెప్ప,దుబ్బన్న,మసూద్ వలి,దైవత్వంశీనా, రాజశేఖర్,సాలన్న, వెంకటరాముడుతదితరులుపాల్గొన్నారు.

శింగనమల: బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో137వ మే డే సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కే మర్రిస్వామి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణ స్వామి, నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో దేశ రాజకీయాలు మోడీని గద్దదింపాలని మాట్లాడడం జరిగిందని ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను మరిచి ప్రజలను మభ్యపె డుతున్నారని వారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కే వెంకట్, తిప్పేస్వామి ,శ్రీనివాసరావు, తిరుపతయ్య, కర్ణ, శివ, నాగేంద్ర, మధు, పాల్గొన్నారు.

ఉరవకొండ: మేడే దినోత్సవం ఉరవకొండలో సిపిఐ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చారు. పట్టణంలోని పాత బస్టాండ్ లో ఏఐటీ యూసీ అనుబంధ సంస్థ తోపుడు బండ్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ శివన్న హాజరై జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా సిపిఐ కార్యాల యం వద్ద సిపిఐ సీనియర్ నాయకులు గన్నే మల్లేష్ జెండా ఆవిష్కరణ చేశారు, సిపిఐ నియో జకవర్గ కార్యదర్శి మల్లికా ర్జున, సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చె న్నరాయుడు, మండల కార్యదర్శులు సుల్తాన్,రమేష్, తోపుడు బండ్ల సంఘం నాయకులు చక్రధర్,గంగాధర్, చెంద్రాయుడు,మహిళా సమైక్య నాయకురాలు వన్నూరమ్మ, నాగలక్ష్మి గనపామల్లి, పాల్గొన్నారు వజ్రకరూరు కొనకొండ్ల గ్రామాలలో కూడా మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

In the Court of the principle District Judge, Aantapuramu
E.P. NO: 950/2022
in A.A. NO: 52/2022

Between:
Shriram city union Finance Limited Branch-1 Anantapuramu. Rep. by its Authorized signatory
B. Anand ...D.Hr
and
A.Khamruddin and another ...J.Drs

Notice to J.Dr No :1

J.Dr.No:1: A. Khamruddin s/o
A. Shikur Saheb, R/at D/No: 3-127-15, Prasanthi Nagar, Thapovanam, Anantapuramu
Occ:Working as a Municipal contractor

పై నెంబరు కేసులో 1వ J.Dr అయిన మీ హాజరు నిమిత్తం 05-05-2023వ తేది ఉదయం 10-30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతాహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పైకోర్టులో హాజరై ఏమైన అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
J.L.నరసింహులు, అడ్వకేటు, అనంతపురం

కార్మిక చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక కోర్టు ప్రాంగణంలో సోమవారం మే డే సందర్భంగా కార్మిక చట్టాలపై న్యాయ అవగాహన సదస్సును మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జ్ శంకర్ రావు మరియు జూనియర్స్ జడ్జ్ సయ్యద్ పసల ముజీద్ పాల్గొని చట్టంలో కార్మికులకు ఉన్న హక్కులను గురించి మరి వారి హక్కులను కాపాడడానికి ప్రభుత్వము కోర్టులు చేయవలసిన పనులు, కార్మికుల యొక్క హక్కులను భంగం కలగకుండా కోర్టులు కాపాడాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, ఏజీపీ భాస్కర్ రెడ్డి, శర్మ, శివారెడ్డి, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాహనంపై అసమ్మతినేత దాడి

విశాలాంధ్ర-సోమందేపల్లి: తమ గ్రామానికి రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే రోడ్డు వేయాలని ఈ దులాబాలాపురం సర్పంచ్ కుమారుడు, వైసీపీ అసమ్మతినేత నాగభూషన్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు పై బైఠాయించి,ఎమ్మెల్యే వాహనంపై దాడి చేసిన సంఘటన సోమవారం రేణుకానగర్ క్రాస్ వద్ద చోటుచేసుకొంది. గడప గడప కు వైస్సార్ కార్యక్రమంలో భాగంగా పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ గుడ్డం నాగేపల్లి గ్రామానికి వెళుతున్నారు. అక్కడ ముగించుకొని రేణుకా నగర్ కు వెళ్లాల్సిఉంది. కాని ఈ దులాబాలాపురం సర్పంచ్ కుమారుడు, వైసీపీ అసమ్మతి నేత నాగభూషణ్ రెడ్డి, రేణుకానగర్, ఈదులాబాలాపురం గ్రామస్తులతో కలసి హిందూపూర్-పెనుకొండ రహదారిపై రేణుకా నగర్ క్రాస్ వద్ద ఎమ్మెల్యే శంకర్ నారాయణ వాహనానికి అడ్డంగా బైఠాయించి నిరసన తెలిపారు. ఎమ్మెల్యే డౌన్,డౌన్ అంటు నినాదాలు చేస్తు ఎమ్మెల్యే వాహనంపై దాడికి దిగారు. వెంటనే పోలీసులు, గన్ మెన్లు నాగభూషన్ రెడ్డి, అతని అనుచరులను పక్కకు లాగి వాహనాన్ని ముందుకు పంపించారు. దాడికి నిరసనగా నాగభూషన్ రెడ్డి మరియు అతని అనుచరులని పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వర్గీలో సౌమ్యుడు అయిన మా ఎమ్మెల్యే పై దాడి చేస్తారా అంటూ పోలీస్ స్టేషన్ ఆవరణంలోకి వచ్చిన ఎమ్మెల్యే వర్గీయులు అసమ్మతినేతలు ఒకరిపై ఒకరు దుర్భాషలాడుకుని చెప్పులు విసురుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వర్గీయులు పెనుకొండ మున్సిపల్ చైర్మన్ ఫరూక్ ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు సోమందేపల్లి పోలీస్ స్టేషన్ వద్ద బాధితులను శిక్షించాలని ధర్నా నిర్వహించారు. పెనుకొండ కర్ణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు స్థానిక వైసీపీ మండల నాయకులు, పెనుగొండ వైసీపీ నాయకులను పంపించేశారు. ఎమ్మెల్యే కాన్వాయ్ పై దాడి చేయడం హేమమైన చర్య దాడి చేసిన వారి పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పెనుకొండ డిఎస్పి హుస్సేన్ పీరా తెలియజేశారు.

డిఎస్పీలుగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - హిందూపురం: హిందూపురం డిఎస్పీగా కంజాక్షన్ సోమవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. వారు మాట్లాడుతూ సాంఘిక కార్యకలాపాలను అరికట్టడమే తన ధ్యేయమని తెలిపారు.
కదిరి: కదిరి డిఎస్పీగా శ్రీలత సోమవారం నూతనంగా బాధ్యతలను స్వీకరించారు. డీఎస్పీ భవ్య కిషోర్ రేణిగుంటకు బది లీ కాగా శ్రీలత రాజమండ్రి నుండి బదిలీపై ఇక్కడ బాధ్యతలు చేపట్టారు.

4 న ఉచిత కంటి వైద్యశిబిరం

విశాలాంధ్ర - అగళి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 4 న గురువారం బెంగుళూరు శంకర ఆసుపత్రి వైద్యులచే ఉచిత వైద్యాశిబిరం ఏర్పాటు చేసినట్లు స్థానిక జడ్పీటీసీ ఉమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే వైద్యశిబిరానికి నియోజకవర్గ సమన్వయ కర్త మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరౌతారన్నారు. కంటి జబ్బుతో బాధపడుతున్న వారు రేషన్ కార్డు తోపాటు ఆధార్ కార్డు వెంట తీసుకొనిరావాలన్నారు.

పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఇంట్లో చోరీ

విశాలాంధ్ర - పరిగి : మండలంలోని శ్రీరంగరాజుపల్లిలో ఆదివారం రాత్రి జడ్పీ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ వైయస్సార్ సిపి నాయకుడు కృష్ణారెడ్డి ఇంట్లో చోరీ జరిగింది. రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో, దుండగులు గుర్తించి తలుపులు, బీరువాలు పగలగొట్టి బంగారు ఆభరణాలు, నగదును అపహరించారు.

హాకీ జట్టుకు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఒరిస్సా రాష్ట్రంలోని రూకెలలో జరుగుతున్న 13వ జాతీయ సబ్ జూనియర్ బాలికల హాకీ ఛాంపియన్ పాల్గొనే హాకీ రాష్ట్ర జట్టుకు, ధర్మవరంకు చెందిన క్రీడాకారిణి ఆర్. వర్షా ఎంపిక అయినట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు, హాకీ శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి బి. సూర్య ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా హాకీని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి జరుగుతుందన్నారు. ఎంపికైన ఆర్.వర్షాను సూర్య ప్రకాష్ తో పాటు హాకీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు బండి వేణుగోపాల్, పళ్లెం వేణుగోపాల్, ఉడుముల రామచంద్ర ,గౌరీ ప్రసాద్, అంజన్న, జిల్లా హాకీ కోచ్ హుసేన్ తో పాటు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసి, అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తే సహించం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై

వైసీపీ మంత్రులు విమర్శలు చేస్తే, సహించేది లేదు అని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఫైర్ అయ్యారు.. ఈ సందర్భంగా వారి స్వగృహంలో సోమవారం వారు విలేకరులతో మాట్లా డుతూ పవన్ కళ్యాణ్ ఎవరితోనైనా సమావేశాలు ఏర్పాటు చేసుకుం టారని, అడగడానికి వైసిపి మంత్రులు ఎవరని వారు ప్రశ్నిస్తూ తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు వైసిపి పాలనలో విసుకు చెందారని, ప్రతిదీ ప్రజలు గమనిస్తున్నారని, 2024లో ప్రజలు తప్పక వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని తెలిపారు.

ఎమ్మెల్యే భూ ఆక్రమాలను వదిలే ప్రసక్తి లేదు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చేస్తున్న భూ అక్రమాలను వదిలే ప్రసక్తి లేదని టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం జగనాసుర అవినీతి చరిత్ర కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. తదుపరి జగనాసుర చరిత్ర ఫోటోలతో పరిటాల శ్రీరామ్ తో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 2024లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే షీట్ వేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇసుక మట్టి మద్యం మాఫియా రాజ్యమేలుతోందని, ధర్మవరంలోని తుంపర్తి ,మోటిమర్ల రైతులకు మోసం చేసింది కేతిరెడ్డి అన్నారు. టిడిపి నాయకులు కమతం కాటమయ్య, ఫణి కుమార్, మారుతి స్వామి, కృష్ణాపురం జమీర్ అహ్మద్, అంబటి సనత్, చింతలపల్లి మహేష్ చౌదరి, నాగూరు హుస్సేన్, పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జగనాసురుడు... అవినీతి, నేరాల రాక్షసుడు

విశాలాంధ్ర-కదిరి: జగనాసురుడు, అవినీతి, నేరాల అక్రమాల రాక్షసుడు, చిన్నాన్న హత్యను రాజకీయంగా వాడుకున్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క జగన్మోహన్ రెడ్డి అని టీడీపీ ఇన్‌ఛార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. టిడిపి తలపెట్టిన జగనాసుర రక్త చరిత్ర కార్యక్రమం పిలుపు మేరకు ఆయన చేస్తున్న కార్యక్రమాన్ని అడ్డుకొని పోలీసులు ఆయన్ను గృహ నిర్బంధం చేశారు సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశములో మాట్లాడుతూ రాష్ట్రంలో భూ మాఫియా, లిక్కర్ మాఫియా, మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియా, రైతు ద్రోహి, పేదల ద్రోహిగా, మహిళలకు రక్షణ లేదు బస్మాసుర ముఖ్యమంత్రిగా పేరుగాంచాడని తెలిపారు. మాజీ కౌన్సిలర్ ఖాదర్ బాషా, ఆల్ఫా ముస్తఫా, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు రాజశేఖర్ బాబు, మనోహర్ నాయుడు, డైమండ్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కల్యాణోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఐదవ రోజు సోమవారం సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవ వేడుకలు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ అర్చకులు కోనేరాచార్యులు, భాను ప్రకాష్ ,మకరంద బాబు, చంద్రశేఖర్, గుణ లు నిర్వహించారు. ఉభయ దాతలుగా గజనాన్ని పట్టుసాలే సంఘం వారు వ్యవహరించడం పట్ల ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ వైస్ చైర్మన్ కుండా చౌడయ్య తో పాటు డైరెక్టర్లు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, వారి పేరిటన తొలుత దేవాలయములో పూజలు నిర్వహించి, సత్కరించారు తదుపరి ఉత్సవ విగ్రహాలకు వివిధ పొలాలతో చక్కగా అలంకరించి, తిరుమల తిరుపతి ఆలయ సాంప్రదాయ పద్ధతిలో కూడా కల్యాణోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లతోపాటు ఉభయ దాతలు, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

ఘనంగా కార్మికుల దినోత్సవం

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని వేమారెడ్డి రెడ్డి కూడలి వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 137వ మే డే జెండా ఆవిష్కరణలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ 1866లో చికాగో లో 8 మంది కార్మికులు ప్రాణాలు అర్పించారని తెలిపారు. నాటి నుండి నేటి వరకు ప్రపంచం లోని అన్ని దేశాల్లో కార్మికులు, శ్రామికులు మే డే ఒక పండుగలా జరుపుకుంటాని తెలిపారు. భగత్ సింగ్ ఆటో యూనియన్ నాయకులు మధు నాయక్, హీరో నాయక్ రామ్మోహన్ మురళి చంద్ర రియాజ్ వెంకట్ మనోహర్ పాల్గొన్నారు.
పుట్టపర్తి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బయన్న పేర్కొన్నారు. సోమవారం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద జెండా ఆవిష్కరించి మేడే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బయన్న మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికుల ఐక్యతను గుర్తుచేసేదే మేడే దినం అన్నారు. కార్మికుల పోరాటం వల్ల ఎనిమిది గంటల పని దినం అమల్లోకి వచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు జయలక్ష్మి, సిపిఐ నాయకులు గౌస్ లాజం మహిళలు ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.
ఓబుళదేవరచెరువు : 137 వ కార్మిక దినోత్సవ వేడుకలను సిపిఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో కార్మిక సంఘం జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు హాజరైయ్యారు.. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... 18 గంటల పని విధానాన్ని నిరసిస్తూ చికాగో నగరంలో కార్మికులు పెద్దాత్తున పోరాటం చేసి రక్తాన్ని చిందించారన్నారు. సిపిఐ మండల కార్యదర్శి చలపతి, భవన నిర్మాణం కార్మిక సంఘం నాయకులు రామచంద్ర, సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు గంగులప్ప, రవి, రమణ, దేవేంద్ర, ఆంజనప్ప, గంగరాజు పాల్గొన్నారు.
హిందూపురం : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని చిన్న మార్కెట్ నుండి, గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి అధ్యక్షతన గాంధీ సర్కిల్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని 1886 సంవత్సరంలో చికాగో నగరంలో మే 1వ తేదీన కార్మికులు జరిపిన పోరాట స్ఫూర్తితో, కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ పోరాడుతుందని తెలిపారు. హిందూపురం పట్టణ ఏఐటియుసి కోశాధికారి ఆసియా భాను, నాయకులు ఇస్మాయిల్, చేనేత కార్మిక సంఘం జిల్లా కోకన్వీనర్ వెంకటేషప్ప, సీనియర్ నాయకులు కృష్ణ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, ఫక్రుద్దీన్, లక్ష్మీనారాయణ, అంగన్వాడి యూనియన్ జిల్లా కన్వీనర్ సంపూర్ణమ్మ, ప్రాజెక్టు కార్యదర్శి సునీత, దేవి, మెప్మా ఆర్పీసీ యూనియన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి, ప్రికాట్ మిల్లు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు గంగాధర్, కోశాధికారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, మాచప్ప, ఆదినారాయణ, నరసింహారెడ్డి, భవననిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పెన్నయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు నౌషద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు తిరుమలేష్, కోశాధికారి సురేష్, ఉపాధ్యక్షుడు కిరణ్, చిరు వ్యాపారస్తుల యూనియన్ శ్రీరాములు, అంజి ,రాధమ్మ తోపాటు తదితరులు పాల్గొన్నారు.
ముదిగుబ్బ: మండల కేంద్రంలోని సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిగుబ్బ మండల సిపిఐ

కార్యదర్శి చెల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీ జెండాను ఆవిష్కరించి మేడే ఉత్సవాలను ప్రారంభించారు. సిపిఐ కార్యదర్శి చల్లా శ్రీనివాసులు సిపిఐ నాయకులు గుంజేపల్లి కిష్టయ్య, లక్ష్మీనారాయణ, తిప్పయ్య, ప్రజానాట్యమండలి బాబు, ఆదెప్ప, వెంగముని శ్రీరాములు, పాల్గొన్నారు.
చిలమత్తూరు: మండల పరిధిలోని కొడికొండ చెక్ పోస్ట్, దేమ కేతేపల్లి గ్రామాలలో సోమవారం సిపిఐ, జిల్లా రైతు సంఘం నాయకుడు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మేడే కార్యక్రమాన్ని నిర్వహించి జెండా ఎగరవేశారు. గ్రామ సర్పంచ్ ఈడిగ తిరుమలేష్, ఏ ఐ టి యు సి, ఆటో కార్మికులు వెంకటేశులు, శంకర్, రామాంజనేయులు, నరసింహ, నాగరాజు, మాలినమ్మ, లక్ష్మీ దేవమ్మ, లక్ష్మి జ్యోతి, చంద్రకళ, వెంకటమ్మ. రుక్మిణి పాల్గొన్నారు.
తలుపుల: స్థానిక మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో మేడేని ఘనంగా నిర్వహించారు సిపిఐ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, సహాయ కార్యదర్శి సిద్దయ్య, జిల్లా కౌన్సిలర్ సభ్యుడు అశోక్, హుస్సేన్ బాషా, టిడిపి నాయకులు ఎద్దుల రాముడు తదితర ఆటో డ్రైవర్లు కార్మికులు పాల్గొన్నారు.
పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోనిశ్రీకృష్ణదేవరాయ కాలనీ నందు సోమవారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు మరియు ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి కిష్టప్ప నేతృత్వంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి మే డే గురించి తెలియజేశారు. కా సిపిఐ మండల కార్యదర్శి నరసింహ, పట్టణ కార్యదర్శి వెంకటేషులు, మల్లికార్జున, ఆటో కార్మికులు పాల్గొన్నారు.
గోరంట్ల: మండలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం(మేడే)వేడుకలను పవర్ లూమ్స్ కార్మికులు ఘనంగా నిర్వహించారు, పవర్లూమ్స్ కార్మిక సంఘ గౌరవ అధ్యక్షులు సుధాకర్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ కుమార్ రెడ్డి, అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి మనోహర్, ట్రెజరర్ సురేష్ బాబు, సెక్రెటరీ శంకర, మహేష్, జాయింట్ సెక్రెటరీ వెంకటేశు, వి.బాబు, కార్మిక సభ్యులు చంద్ర మోహన్, శివయ్య, సురేంద్ర, కుళ్లాయప్ప, ఈశ్వర్ రెడ్డి, ఆది, గోపాల్, శ్రీనివాసులు, శివానంద, మోహన్ తదితరులు పాల్గొన్నారు.
తనకల్లు: మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో వామపక్షాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప, ఏఐటీయూసీ సిపిఎం మండల కన్వీనర్ వివి రమణ సిఐటియు జెండాను ఎగురవేశారు. రైతు సంఘం అధ్యక్షుడు చౌడప్ప యాదవ్, కార్యదర్శి ఇక్బాల్, సిపిఎం నాయకుడు శివన్న, కరీముల్లా, మల్లికార్జున నాయక్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.
బత్తలపల్లి: కార్మికుల త్యాగాల ఫలితమే మేడే వేడుకలు జరుగుతున్నాయని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకా చలపతి పేర్కొన్నారు. సోమవారం మే డే సందర్భంగా స్థానిక లక్ష్మినరసింహ హమాలీ యూనియన్ సంఘం కార్యాలయ ఆవరణంలో జెండా ఆవిష్కరించారు. సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, రైతు సంఘం నాయకులు కాటమయ్య, ఓబులేసు, హమాలి యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.
కనగానపల్లి: 137 వ ,మేడే కార్మిక దినోత్సవం జండా ఆవిష్కరణ జరిగినది జిల్లా కార్యవర్గ సభ్యుడు బి మహాదేవ మండల కార్యదర్శి ఎం బాలరాజు ఆధ్వర్యంలో జరిగినది.గౌరవ అధ్యక్షులు వడ్ల గోవిందు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ముత్యాలు, పశువుల నాగరాజు,నాగార్జున, రవి సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య, గౌల ప్రసాదు ,మహానంద, నాగరాజు, రాజా పాల్గొన్నారు.
అమడగూరు: మండలం లోని పలు గ్రామాలలో మేడే కార్యక్రమాన్ని సిపిఐ మండల కార్యదర్శి నారాయణస్వామి ఆధ్వర్యంలో ఘనంగా మేడే జరుపుకున్నారు. కార్యక్రమాలలో మండల ఏఐటీసీ నాయకులు ఉప్పు పకీరప్ప, రామాంజనేయులు, రంగయ్య, నాగరాజు, గంగాధర్, శంకరప్ప, సుధాకర్, మహబూబ్ బాషా, గౌరీ శంకర్, రవికుమార్ ,జి వెంకటేశ్వర్లు, రంగప్ప మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ధర్మవరంటౌన్: పట్టణంలోని కదిరి గేటు లో గల నేతన్న విగ్రహం వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన 137 వ మేడే వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు హాజరై జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1866 లో చికాగోలో 8 మంది కార్మికులు ప్రాణాలు అర్పించడం జరిగిందని నాటి నుండి నేటి వరకు ప్రపంచంలోని అన్ని దేశాల్లో కార్మికులు శ్రామికులు మే డే ను ఒక పండుగల జరుపుకుంటారని వారు తెలిపారు. ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింక చలపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం జింకా చలపతి మేడే యొక్క ప్రాధాన్యతను కార్మికులకు తెలియజేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, కార్యదర్శి వెంకటనారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జే. వి. రమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతులయ్య తో పాటు శ్రీధర్, శ్రీనివాసులు, బాల రంగయ్య, నాగరాజు, ఆదినారాయణ, మంజునాథ్,కొండ, మల్లికార్జున, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.
ఆర్టీసీ డిపోలో మే డే వేడుకలు: డిపో ఆవరణములో సోమవారం మేడే వేడుకలు ఏఐటియుసి పట్టణ కార్యదర్శి మధు, రమణల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగార్జున రెడ్డి, డిపో జూనియర్ నాయకులు ముఖ్య సలహాదారులు కే. శ్రీరాములు, రీజినల్ నాయకులు బి. నర్సిములు, ఎస్సీ, ఎస్టీ డిపో కార్యదర్శి సుబ్రహ్మణ్యం, గ్యారేజీ కార్యదర్శి మల్లికార్జున, డిపో చైర్మన్ సుమోసిన, పాల్గొన్నారు.
లేపాక్షి: శ్రమను నమ్ముకుని నిత్యం సుఖదుఃఖాలను లెక్కచేయకుండా కార్మిక శక్తిని చాటుతో ఎన్నో వ్యవస్థల్లో విలువలు చాటుకుంటూ నేటి సమాజానికి కష్టజీవులుగా ఉన్న కార్మికులు గొప్పదనం చరిత్రలో మిగులుతుందని సిపిఐ సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం లేపాక్షి లోని నీలం రాజశేఖర్ రెడ్డి నగర్ లో 137వ మేడే సందర్భంగా ఏఐటీయూసీ జెండాను సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి ఆవిష్కరించాడు జరిగింది. ఈకార్యక్రమంలో లేపాక్షి మండల కార్యదర్శి శివప్ప మండల సహాయక కార్యదర్శి మంజునాథ్ ఐదుకాళ్ళు సదశివానగర్ శాఖ కార్యదర్శి మారయ్య లేపాక్షి శాఖ కార్యదర్శి బాలు నాయకులు సహాయక కార్యదర్శి గుల్జర్ మమతా. రోజా. సుమిత్ర. ఫారహాన. శైలు తదితరులు. పాల్గొన్నారు.
నల్లమాడ: కార్మిక చట్టాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఏఐటియూసి సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఆంజినేయులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం లో సచివాలయం సమీపంలోని సీపీఐ కాలనీలో 137వ మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహిచారు. సీపీఐ సీనియర్ నాయకుడు ఆయాషాబ్, మండలకార్యదర్శి చంద్ర, సహాయ కార్యదర్శులు వెంకటరమణ, రమణ, ఆదిలక్ష్మి , రామలక్ష్మి, లక్ష్మి హమాలీ యూనియన్ నాయకులు రమేష్, నారప్ప, ఆటో యూనియన్ నాయకులు నాగేంద్ర, రత్నమ్మ, పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే కారణం

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి: జగన్మోహన్ రెడ్డి రైతులకు పూర్తి వ్యతిరేకని రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే కారణమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 3115 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించక రైతు పరిస్థితి దారుణంగా

తయారైంది అన్నారు. కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా కనుమరుగేయన్నారు. వైసీపీ నాయకులు ఇసుకలో వేల కోట్లు సంపాదిస్తున్నారు అన్నారు. ఇసుక లేక భవన నిర్మాణ కార్మికుల బతుకు తెరువు బరువై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో పూర్తిగా పరిపాలన విఫలమైన విఫలమైందన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిందని పరిపాల అరాచక అక్రమాలతో దౌర్జన్యాలతో రాక్షస పాలన సాగిస్తున్నారన్నారు. మహిళలపై భౌతిక దాడులు విపరీతంగా పెరిగాయి అన్నారు. రాజధాని పేరుతో విశాఖలో విజయ సాయి రెడ్డి పదివేల ఎకరాలు కొన్నారన్నారు. లాభార్జన ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నాడని దేశంలో సంపన్నుల ముఖ్యమంత్రుల జాబితాలో జగన్మోహన్ రెడ్డి మొదటిగా నిలిచారన్నారు. రాష్ట్రంలో 10 లక్షల 31 వేల కోట్ల అప్పులు చేశాడని ఆంధ్రప్రదేశ్ను అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చారు అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రామాంజనేయులు, ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ, నాయకులు సామకోటి ఆదినారాయణ,సాలక్క గారి శ్రీనివాసులు, శ్రీరామ్ రెడ్డి, పుల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

అవార్డుల ప్రదానోత్సవం

విశాలాంధ్ర-యాడికి: స్థానిక విజన్ హైస్కూల్ లో అకాడమిక్ పెర్ఫార్మెన్స్ అవార్డు ప్రధానోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు .వార్షిక పరీక్షలు పూర్తి అయిన తర్వాత, వార్షిక సంవత్సరం మొదటి నుండి చివరి వరకు విద్యార్థుల నైపుణ్యాల ఆధారంగా ప్రతి తరగతిలో మొదటి 3 స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు అకడమిక్ ఎక్స్ లెన్స్ పెర్ఫార్మెన్స్ అవార్డులను జెసి దివాకరరెడ్డి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ హరినాథ్ రెడ్డి , కళాశాల అధ్యాపకులు నరసింహులు , విజన్ ఉపాధ్యాయ బృందం చేతుల మీదుగా విద్యార్థులకు ప్రధానం చేశారు ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప గా చదువుకొని భవిష్యత్తులో ఉన్నతస్థానంలో నిలిచి,తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తీసుకురావాలని, ఈరోజు నా శిష్యులు విశ్వం, అమర్ లను చూసి నేను చాలా గర్వపడుతున్నాను అని, ఎంత సంపాదించినా ఆత్మ సంతృప్తి కి మించింది లేదని నేను నా శిష్యుల ద్వారా ఆత్మ సంతృప్తి పొందానని వివరించారు... ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, స్కిట్స్ చూపరులను అమితంగా ఆకట్టుకున్నాయి. విజన్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం అమర్,కొత్త రాయుడు, శేఖర్,శ్రీను,కోటి, లత,లక్ష్మి, సుజా,విజయ లక్ష్మి శివలలిత,నాజియ,శివ పార్వతి,మీన, దివ్య,శివయ్య, శారద, మంజులత, పుష్ప, రంగమ్మ, నీరజ, అశ్వని,రమణి, విద్యార్థుల తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు..

మౌలిక సదుపాయాలు కల్పించండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: నగర పంచాయతీ పరిధిలోని పెద్ద కమ్మవారిపల్లి సమీపంలో దొమ్మిరి గుడిసెలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తాహసిల్దార్ కార్యాలయంలో ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాలనీకి ఒక సంవత్సరం కాలం గడిచిన నీటి సరఫరా చేయలేదన్నారు. గత మూడు నెలలుగా సబ్సిడీ బియ్యం అందించలేదు అన్నారు. ఆ కాలనీకి సరైన దారి లేక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కాలనీలో దోమలు పెడితే ఎక్కువగా ఉందని ఫాగింగ్ చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కాలనీవాసులకు అక్కడే స్టోర్ కేటాయించి బియ్యం అందేలా చూడాలని అధికారులు కోరుతున్నామన్నారు. మున్సిపాలిటీ అధికారులు మా కాలనీ మర్చిపోయారు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా కాలనీ కి అందాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వెంకటనారాయణ, మహిళా జిల్లా అధ్యక్షురాలు జయలక్ష్మి, సిపిఐ నాయకులు గౌస్ లాజం పాల్గొన్నారు.